# మారిన వ్యవసాయ స్వరూపం..

- జిల్లా ఏర్పడిన తర్వాత 12 సీజన్లలో ప్రతి గింజా కొనుగోలు చేసిన తెలంగాణ ప్రభుత్వం
- 2,86,497 మంది రైతుల వద్ద 15,81,837.800 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ..
- మద్ధతు రూపేణా రైతులకు రూ. 2956.15 కోట్లు చెల్లింపు....
- ప్రభుత్వం ఏర్పడితే యధాతథంగా ధాన్యం కొనుగోళ్లు...



మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 24 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులు పండించిన వరి ధాన్యంను ఎలాంటి ఇబ్బందులు లేకుండా కొనుగోళ్లు చేస్తూ వచ్చింది. 2016లో జిల్లాలు ఏర్పాటు చేసిన తరువాత ధాన్యం కొనుగోలు కేంద్రాల సంఖ్యను పెంచి దాదాపు గ్రామానికి ఒక కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేసి రైతులకు మరింత భారం తగ్గించి కొనుగోళ్లు జరుపుతోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడవ దఫా ఏర్పడితే యధాతథంగా కొనుగోళ్లు జరుపుతూ రైతులకు ఇబ్బందులు కలుగకుండా చూస్తామని మ్యానిఫెస్టోలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉంచడంతో రైతులు ఆనందంగా ఉన్నారు. సమైఖ్యాంధ్రలో పండించిన ధాన్యం దళారులకే తక్కువ ధరకు అమ్మేవారు. రాష్ట్రం ఏర్పడిన తరువాత ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా జరుపుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సాగుతున్నాయి.

**జిల్లా ఏర్పడిన తర్వాత మారిన వ్యవసాయ స్వరూపం..**

జిల్లాలో సాగు విస్తీర్ణం ఏటేటా పెరుగుతోంది... జిల్లా ఏర్పడే నాటికి వానా కాలం 92,996 ఎకరాల్లో వివిధ పంటలు సాగవగా ఈ ఏడాది వానా కాలం 4,57,618 ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. జిల్లాలో ఈ ఏడేండ్లలో వానా కాలం సీజన్‌ను పరిశీలిస్తే సుమారు 3.64 లక్షల ఎకరాల్లో వివిధ పంటల సాగు పెరిగినట్లైంది. మరో వైపు గత ఏడాది వానా కాలం, యాసంగి కలిపి 4.45 లక్షల ఎకరాలు సాగయితే ఈ ఏడాది వానా కాలం సీజన్‌లోనే 4.57 లక్షల ఎకరాలు సాగవుతుందంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, వారి అభివృద్ధికి కోసం దృష్టి సారించడంతోనే ఇది సాధ్యమైందని చెప్పవచ్చు.

**జిల్లా ఏర్పడిన తర్వాత 12 సీజన్లలో రైతులు మద్దతు రూపంలో పొందిన డబ్బుల వివరాలు ఇలా...**

| సంవత్సరం | సీజన్ | కొనుగోలు కేంద్రాలు | రైతులు | పండించిన ధాన్యం (మెట్రిక్ టన్నులు) | చెల్లించిన డబ్బులు |
|---|---|---|---|---|---|
| 2017-18 | వానకాలం | 116 | 7,802 | 31,254.640 | రూ. 46.71 కోట్లు |
| 2017-18 | ఎండా కాలం | 162 | 21,263 | 1,38,585.120 | రూ. 220.31 కోట్లు |
| 2018-19 | వానకాలం | 130 | 13,677 | 67,044.360 | రూ. 117.70 కోట్లు |
| 2018-19 | ఎండా కాలం | 177 | 27,216 | 1,56,586.120 | రూ. 277.14 కోట్లు |
| 2019-20 | వానకాలం | 126 | 23,922 | 1,19,044.360 | రూ. 216.65 కోట్లు |
| 2019-20 | ఎండా కాలం | 243 | 36,405 | 1,99,856.200 | రూ. 366.66 కోట్లు |
| 2020-21 | వానకాలం | 183 | 11,957 | 51,765.920 | రూ. 97.24 కోట్లు |
| 2020-21 | ఎండా కాలం | 243 | 37,153 | 2,22,990.960 | రూ. 420.68 కోట్లు |
| 2021-22 | వానకాలం | 234 | 25,293 | 1,37,179.840 | రూ. 266.69 కోట్లు |
| 2021-22 | ఎండా కాలం | 229 | 19,580 | 1,13,080.360 | రూ. 221.50 కోట్లు |
| 2022-23 | వానకాలం | 234 | 29,685 | 1,58,336.880 | రూ. 323.56 కోట్లు |
| 2022-23 | ఎండా కాలం | 253 | 32,554 | 1,86,113.040 | రూ. 381.30 కోట్లు |
| **12 సీజన్లలో** | **మొత్తం :** | **2,330** | **2,86,497** | **15,81,837.800** | **రూ. 2,956.15 కోట్లు** |

## దసరా వేడుకల్లో ఉద్రిక్తత



ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

దండేపల్లి, అక్టోబర్24: మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలంలోని వెల్గనూర్ గ్రామంలో దసరా వేడుకల్లో ఉద్రిక్తత జరిగింది. లక్షెట్టిపేట సీఐ కృష్ణ, ఎస్ఐ ప్రసాద్, గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం...పాత కక్ష్యలు దృష్టిలో పెట్టుకొని కొప్పుల శ్రీను, ఎర్రవేని మొగిలి, శేఖర్, గణేశ్, మహేశ్, కొంతం నవీన్, ఎరుకల హరీశ్, కొంతం శరత్, కాసు రమేశ్, కొప్పుల సతీశ్, తూము రాజేశ్ అదే గ్రామానికి చెందిన పెట్టెం శ్రీధర్ అనే వ్యక్తిపై దాడి చేశారు. అడ్డుకోబోయిన పెట్టెం వంశీ, వికాస్, అమృత, కాంద్రపు వజ్ర, మెంగని సత్తయ్య, కాంద్రపు ఏసన్న, లక్ష్మణ్, గోపతి హరీశ్ వ్యకులపై దాడులకు దిగారు. ఈ దాడుల్లో వికాస్, శ్రీహరి, రాకేశ్, వంశీకి తీవ్ర గాయాలయ్యాయి. చంపేస్తామని బెదిరించడంతో సోమవారం రాత్రి బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ మంగళవారం కూడా వారు దాడులకు పాల్పడ్డారు. దాడికి నిరసనగా గ్రామస్తులందరూ రాస్తారోకో చేశారు. కొప్పుల శ్రీను అనే వ్యక్తి ముంబాయి, హైదరాబాద్‌లో వ్యాపారాలు చేస్తూ సొంత గ్యాంగ్‌ను ఏర్పాటు చేసుకొని, తరుచూ దాడులకు పాల్పడుతున్నాడని ఆరోపించారు. దాడికి పాల్పడ్డవారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

## కేంద్ర బలగాల కవాతు



ఫ్లాగ్ మార్చ్‌లో పాల్గొన్న కేంద్ర బలగాలు

గర్మిళ్ల, అక్టోబర్ 24: రామగుండం పోలీస్ కమిషనర్ రెమా రాజేశ్వరి ఆధ్వర్యంలో సోమవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలో 230 మంది మహిళా సీఆర్‌పీఎఫ్ కేంద్ర బలగాలు, పోలీస్ అధికారులు, సిబ్బందితో కవాతు నిర్వహించారు. స్థానిక ఐబీ చౌరస్తా నుంచి ప్రారంభించి మార్కెట్ రోడ్డు మీదుగా బస్టాండ్ నుంచి ప్రభుత్వ బాలుర పాఠశాల మైదానం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంచిర్యాల కలెక్టర్ బదావత్ సంతోష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలను ప్రలోభాలకు గురి చేయకుండా ప్రజలకు మేమున్నామని భరోసా కల్పించేందుకు కేంద్ర బలగాలతో ఫ్లాగ్ మార్చ్, రూట్ మార్చ్‌లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందరూ ఎలాంటి భయాంధోళనకు గురికాకుండా ప్రశాంతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల డీసీపీ సుధీర్ రామ్‌నాథ్ కెకన్, ఏసీపీ తిరుపతి రెడ్డి, సీఐలు, ఎస్సైలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.




WANTED

jobs Apply Now!

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified



Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

## బతుకమ్మ ఆడేందుకు వెళ్తుండగా..

- గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు బాలికలు మృతి

జన్నారం, అక్టోబర్ 24: మండలంలోని పొనకల్‌లో సోమవారం రాత్రి బతుకమ్మ ఆడేందుకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఇద్దరు బాలికలు మృతి చెందారు. వివరాల్లోకి వెళ్తే పాతపొనకల్ గ్రామానికి చెందిన పుపర్ల గంగన్న, లక్ష్మి దంపతుల కూతురు పుపర్ల రాహిత్య(15), తరాల సాగర్, జ్యోత్స్నదంపతుల కూతురు తరాల సాత్విక(18) స్నేహితులు. రాహిత్య, సాత్వికను గంగన్న తన బైక్ పై పొనకల్‌లో బతుకమ్మ వేడుకల వద్ద తీసుకెళ్తున్నాడు. చెక్కపెల్లి కుంటవద్ద గుర్తు తెలియని వాహనం వెనుక నుంచి వీరి ద్విచక్ర వాహనాన్ని అతి వేగంగా ఢీకొట్టింది. దీంతో ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వీరిని 108లో కరీంనగర్‌లోని ఓ దవాఖానకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ రాహిత్య,సాత్విక మృతి చెందినట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. గంగన్నకు ప్రస్తుతం చికిత్స కొనసాగుతున్నది. సంతోషంగా పండుగను జరుపుకునేందుకే వీరిద్దరూ గ్రామానికి వచ్చారు. రాహిత్య చెన్నూర్ గురుకులంలో పదో తరగతి చదువుతుండగా, సాత్విక హైదరాబాద్‌లో లాంగ్‌టర్మ్ నీట్ కోచింగ్ తీసుకుంటున్నది. దీంతో గ్రామంలో విషాదం నెలకొంది. గంగన్న ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సతీశ్ తెలిపారు. బాధిత కుటుంబాన్ని ఖానాపూర్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి భూక్యా జాన్సన్ నాయక్, ఎంపీపీ మాదాడి సరోజన, జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి గుర్రం రాజారాంరెడ్డి, సులువ జనార్దన్, కో ఆప్షన్ సభ్యుడు మున్వర్ అలీఖాన్, జిల్లా రైతు బంధు సమితి డైరెక్టర్ సిటిమల భరత్‌కుమార్ పరామర్శించారు.

## చెరువులో పడి యువకుడి మృతి



దుశాంత్ (ఫైల్)

భీమిని, అక్టోబర్ 24 : మండలంలోని చిన్నగుడిపేట్ గ్రామానికి చెందిన తొగరి దుశాంత్(30) సోమవారం ప్రమాదవశాత్తూ చెరువులో పడి మృతిచెందినట్లు భీమిని ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు. ఎస్ఐ, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం దుశాంత్ స్నానం చేసి వస్తానని చిన్నగుడిపేట్ చెరువు వద్దకు వెళ్లాడు. చెరువులో దిగ స్నానం చేస్తుండగా ప్రమాదవశాత్తూ చెరువులోమునిగి పోయాడు. కుటుంబ సభ్యులు గాలించగా చెరువులో మృతదేహం కనిపించడంతో పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు వచ్చి మృతదేహాన్ని బయటకు తీశారు. మృతుడి తండ్రి కొమురయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## బావిలో పడి బాలుడి మృతి



సందీప్(ఫైల్)

కౌటాల, అక్టోబర్ 24 : మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో ఎల్ములే సందీప్(13) బావిలో పడి మృతి చెందాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామంలోని హనుమాన్ మందిర్ సమీపంలో గల బావి వద్ద మాట్లాడుతున్న సమయంలో ఫిట్స్ రావడంతో బావిలో పడి పోయాడు. వెంటనే స్థానికులు కాపాడేందుకు ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. వెంటనే కుటుంబసభ్యులు, గ్రామస్తులు బావిలో వెతకగా అప్పటికే సందీప్ మృతి చెందినట్లు వారు తెలిపారు. సందీప్‌కు గతంలోను పలు మార్లు ఫిట్స్ వచ్చేదని కుటుంబ సభ్యులు తెలిపారు.

## విద్యుత్ షాక్‌తో వృద్ధుడి మృతి



నాగయ్య(ఫైల్)

దహెగాం, అక్టోబర్24 : మండలంలోని గెర్రె గ్రామానికి చెందిన గావిడె నాగయ్య(70) సోమవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ సనత్‌కుమార్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం సోమవారం దసరా పండుగ సందర్భంగా పోచమ్మ ఇల్లారి(గుడి)పై పాల పొరక వేసేందుకు పాల చెట్టు వద్దకు వెళ్లాడు. కొమ్మలను నరకగా అవి సమీపంలో ఉన్న విద్యుత్ లైన్‌పై పడ్డాయి. అనంతరం కొమ్మలను తీసే క్రమంలో విద్యుత్ తీగలపై పడిన కొమ్మను పట్టుకోవడంతో విద్యుత్ షాక్ గుర్రై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి కొడుకు రమేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్లున్నటు ఎస్ఐ పేర్కొన్నారు.

## కలప పట్టివేత



పట్టుకున్న కలపతో అటవీ అధికారులు

కోటపల్లి, అక్టోబర్ 24 : అక్రమంగా వాహనంలో తరలిస్తున్న టేకు కలపను మంగళవారం ఉదయం పట్టుకున్నట్లు కోటపల్లి ఫారెస్ట్ రేంజ్ అధికారి రవి తెలిపారు. వాహనంలో కలప తరలుతునున్నట్లు సమాచారం రాగా తనిఖీలు నిర్వహిస్తుండగా, 17 టేకు దుంగలతో వెళ్తున్న వాహనాన్ని పారుపల్లి గ్రామం సమీపంలో పట్టుకున్నట్లు రేంజర్ వివరించారు. పట్టుకున్న కలప విలువ రూ.76500 ఉంటుందని, డ్రైవర్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి, పిన్నారం బీట్ ఆఫీసర్లు ఎండీ నదీమొద్దీన్, సత్యనారాయణ, బేస్ క్యాంప్ సిబ్బంది కర్ణాటకపు చిరంజీవి, అశోక్, నవాజ్, సంపత్, సాగర్, జింజిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.